# ఇకపై విజయవాడలో సివిల్స్ మెయిన్ పరీక్ష

## 7న నగరంలోని 28 కేంద్రాల్లో ప్రిలిమినరీ

**విజయవాడ, న్యూస్‌టుడే:** యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ మెయిన్ పరీక్షను ఇకపై విజయవాడలోనూ జరుపుతారని కలెక్టరు బాబు.ఎ తెలిపారు. ఆగస్టు ఏడో తేదీన ఇక్కడి 28 కేంద్రాల్లో సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఈ ఏర్పాట్లపై శనివారం ఆయన సమీక్షించారు. పరీక్షల నిర్వహణకు మొత్తం 1400 మంది ఇన్విజిలేటర్లతో పాటు 94 మంది అధికారులు ఉంటారని, అయిదుగురు ఐఏఎస్‌లను తనిఖీ అధికారులుగా నియమించినట్లు చెప్పారు. జేసీ గంధం చంద్రుడు మాట్లాడుతూ అంధులు, రాయలేని ఇతర దివ్యాంగులకు పటమటలోని కృష్ణవేణి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇలాంటి వారు 89 మంది పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి సహాయకులను నియమిస్తామని చెప్పారు. సమీక్షలో యూపీఎస్సీ రాష్ట్ర కన్వీనరు శ్రీనరేష్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.